www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -124 సోమవారం15 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కులవృత్తులకు ప్రోత్సాహకాలు

- అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో ఎంఎల్ఏల చేరికలు
- మంచి చేసే సర్కార్‌కు అండగా నిలుస్తున్నారు
- ప్రభుత్వం కూలిపోతుందన్న వాళ్లు రోజూ అంకెలు లెక్కబెట్టుకుంటున్నారు
- మా ప్రభుత్వం పదేళ్లు పక్కా
- మహేశ్వరంలో న్యూయార్క్ తరహాలో మరో నగరం
- శంషాబాద్‌లో మెడికల్ టూరిజం హబ్, రాచకొండలో ఫిలిం ఇండస్ట్రీ
- గౌడన్నలు పౌరుషానికి మారుపేరు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్ జులై 14,ప్రజావినికిడి:**


ప్రభుత్వాన్ని పడగొడతామంటే నిలబెడతామని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో నడిచి వస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ కూలిపోతుందన్న వాళ్లు ఎక్కడున్నారు, వాళ్లే రోజులు లెక్కపెట్టుకుంటున్నారని సిఎం రేవంత్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కారును కూలుస్తామని, మా పని అయిపోయిందన్న వాళ్లు ఇప్పుడు కంటికి కనిపించకుండా పో యారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వారి పార్టీలో ఎవరున్నా రు? ఎవరు పోయారు? అని రోజూ లెక్క పెట్టుకునే పనిలో ఉన్నారని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఉద్దేశించి సిఎం రేవంత్ పరోక్షంగా సె టైర్లు వేశారు. అభివృద్ధి కోసం ప్రకాశ్ గౌడ్ లాంటి వాళ్లు తమతో కలి సి వచ్చారన్నారు. పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇవ్వడానికి తన దగ్గర ఏముందని, అంగీ, లాగు తప్ప నా దగ్గర ఏమీ లేదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పదేళ్లు పక్కాగా ఉంటుందని సిఎం రేవం త్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని బిఆర్ఎస్, బిజెపి పార్టీల వారు అచ్చోసిన ఆం బోతుల్లా మాట్లాడుతుంటే తాము ఊరుకోవాలా అ ని రేవంత్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికలు చూసి ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా ముందు కు వస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని, మంచిచేసే ప్రభుత్వానికి అండగా ఉండటానికి తమతో వారు చేయి కలుపుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

మిగతాది 3లో...

# ముందుకు సాగని బదిలీలు!

- విద్యాశాఖలో ఇంకా విడుదల కాని మార్గదర్శకాలు
- గడువు పొడిగింపు కోరే యోచనలో అధికారులు



**హైదరాబాద్ జులై 14,ప్రజావినికిడి:**

రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఆయా శాఖల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్న విద్యాశాఖకు సంబంధించిన బదిలీల మార్గదర్శకాలే ఇంకా జారీ కాలేదు. ఇంటర్మీడియట్, సాంకేతిక, కళాశాల విద్యాశాఖల్లో లెక్చరర్లు, ఉద్యోగులు బదిలీల ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో ఈ నెల 20లోపు బదిలీలు పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. రాష్ట్రంలో ఉద్యోగులకు సాధారణ బదిలీలపై - మిగతా3లో



## నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి

- నేపాల్‌లో రాజకీయ సంక్షోభం
- అధికార బదలాయింపు ఒప్పందానికి తిలోదకాలిచ్చిన మాజీ ప్రధాని ప్రచండ
- ప్రచండకు మద్దతు ఉపసంహరించిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)
- ప్రధాని పదవి నుంచి దిగిపోయిన ప్రచండ
- నేపాల్ కాంగ్రెస్ తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)

# డీఎస్సీ రద్దు కుదరదు

- డిప్యూటీ సీఎం కీలక విజ్ఞప్తి
- రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాలకోసం
- అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితం తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది
- తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30వేల ఉద్యోగాలు భర్తీ చేసింది
- బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసింది పదేళ్లు డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదు

**హైదరాబాద్ జులై 14,ప్రజావినికిడి:**



ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ , యువతీ యువకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తెచ్చు కుంది ఉద్యోగాలకోసమని తెలిపారు. అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలి తం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యానందించాలని డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. - మిగతా3లో

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బ్యాంక్‌లోనా?

- వన్‌టైం సెటిల్‌మెంట్ ఎట్ల చేస్తరు?
- పార్టీ మారే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించే దమ్ము ఉందా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్
- ఏండ్ల తరబడి ఫీజులు కట్టకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు



**హైదరాబాద్ జులై 14,ప్రజావినికిడి:**

'ఫీజురీయింబర్స్‌మెంట్‌పై వన్‌టైం సెటిల్‌మెంట్ ఏంది? ఇదేమైనా బ్యాంకు అనుకుంటున్నరా? లోన్లు తీసుకుని వడ్డీలు కట్టలేక సెటిల్‌మెంట్ చేసుకోవడానికి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మండి పడ్డారు. ఏండ్ల తరబడి ఫీజులు కట్టకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. 'అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారని మాట్లాడుతున్న అధికార పార్టీ నేతలారా? నిజంగా మీరు అభివృద్ధి చేస్తున్నట్టు భావిస్తే - మిగతా3లో

## కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు



- అరవింద్ కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కుట్ర జరుగుతుంది
- జైల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సరైన రీతిలో వైద్య సహాయం అందించకుండా చంపాలని బీజేపీ పథక రచన చేసింది
- గత 30 ఏళ్లుగా సీఎం కేజ్రీవాల్ షుగర్ వ్యాధితో భాదపడుతున్నారు
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఏదైనా జరిగితే దేశమే కాదు దేవుడు కూడా క్షమించడు

# కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు

**న్యూఢిల్లీ :** మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఏదైనా జరిగితే బీజేపీదే బాధ్యత అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మంత్రి అతిషి స్పష్టం చేశారు. ఆదివారం న్యూఢిల్లీలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. జైల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సరైన రీతిలో వైద్య సహాయం అందించకుండా చంపాలని బీజేపీ పథక రచన చేసిందని ఆరోపించారు.

ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్నన్ని సంక్షేమ పనులు బీజేపీ చేయడం లేదన్నారు. అందుకే ఈ తరహా కేసులు పెట్టి కేజ్రీవాల్‌ను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. కేజ్రీవాల్ ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమే లక్ష్యంగా బీజేపీ వ్యవహరిస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నియంత తన ప్రత్యర్థులను.. వారి ఆరోగ్యాన్ని మరింత దిగజార్చడానికి, వారిని చంపడానికి కటకటాల వెనుక



ఉంచుతాడంటూ ప్రధాని మోదీపై ఆమె పరోక్షంగా విమర్శించారు. గత 30 ఏళ్లుగా సీఎం కేజ్రీవాల్ షుగర్ వ్యాధితో భాదపడుతున్నారన్నారు. అలాంటి ఆయనకు ఇన్సులిన్ ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జైల్లోకి వైద్యులను అనుమతించలేదన్నారు. అలాంటి వేళ.. చివరకు కోర్టు జోక్యం చేసుకుంటేనే కానీ దారికి రాలేదన్నారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ భయంకరమైన అపాయకర పరిస్థితిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన శరీరంలో షుగర్ స్థాయిలు.. కనిష్టానికి పడిపోయాయన్నారు. ఇప్పటికే ఆయన 8.5 కేజీల బరువు తగ్గారన్నారు. ఇక షుగర్ స్థాయిలు 50 కంటే తగ్గతే ఆయన పరిస్థితి ప్రమాదకరంగా మారుతుందని ఆవేదన చెందారు. దీంతో కేజ్రీవాల్‌కు హార్ట్ స్ట్రోక్ వచ్చే అవకాశముందన్నారు. అంతేకాకుండా బ్రెయిన్ దెబ్బతిడంతోపాటు ఆయన శాశ్వతంగా అనారోగ్యం భారీ పడే పరిస్థితి నెలకొందన్నారు. కేజ్రీవాల్.. ఆ విధంగా కావడానికి కారణమెవరవని ప్రశ్నించారు. అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. అలాగే వైద్యుల సలహాలు సైతం తీసుకుంటామన్నారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఏదైనా జరిగితే దేశమే కాదు దేవుడు కూడా క్షమించడని బీజేపీ తెలుసుకోవాలని మంత్రి అతిషి అన్నారు.

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డ్...



ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఎంత పాప్యులరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్లాట్ ఫాం ఏదైనా సరే మోదీ ఫాలోవర్ల సంఖ్య భారీగానే ఉంటుంది. తాజాగా ఆయన ఎక్స్ లో రికార్డు సృష్టించారు. ఎక్స్ లో మోదీ ఫాలోవర్ల సంఖ్య 10 కోట్ల మార్కును అధిగమించగా... ఎక్స్ లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రపంచ నేతగా అవతరించారు. దీనిపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "నా ఫాలోవర్ల సంఖ్య వంద మిలియన్లు దాటిపోయింది. ఎక్స్ వంటి చురుకైన మాధ్యమంలో ఉండడం, చర్చలు, ఆలోచనలు పంచుకోవడం, ప్రజల ఆశీస్సులు, నిర్మాణాత్మక విమర్శలు... ఇలా ఎన్నో ఈ వేదిక ద్వారా పొందగలుగుతున్నందుకు సంతోషంగా ఉంది" అంటూ ట్వీట్ చేశారు. ఇక, భారత్ లో విపక్ష నేత రాహుల్



గాంధీ 'ఎక్స్' ఫాలోవర్ల సంఖ్య 26.4 మిలియన్లు కాగా... ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు 27.5 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే... ఇండియా కూటమిలోని నేతలందరి ఎక్స్ ఫాలోవర్లను కలిపితే 9.5 కోట్లు కాగా... ప్రధాని మోదీ ఒక్కరే 10 కోట్లతో టాప్ లో నిలవడం విశేషం.

## మరాఠా కోటాపై మహారాష్ట్ర సీఎం కీలక వ్యాఖ్యలు

మరాఠా రిజర్వేషన్లపై మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. తాము చెప్పిన విధంగా మరాఠాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించామని, ఓబీసీ, ఇతర వర్గాల రిజర్వేషన్‌లో కోత విధించకుండానే మరాఠా కోటా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, మరాఠా కోటాను అడ్డుకోవాలని పలువురు ప్రయత్నిస్తున్నా కోర్టు స్టే ఇవ్వలేదని అన్నారు. మరాఠా రిజర్వేషన్‌లకు అనుగుణంగా నియామకాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. మరాఠ్వాడాలో కుంబి సర్టిఫికెట్లపై జస్టిస్ షిండే కమిటీ కసరత్తు సాగిస్తున్నదని తెలిపారు. నిన్నటి సమావేశంలో ముందుకొచ్చిన అనేక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని, ఆయా అంశాలపై కసరత్తు సాగిస్తుందని సీఎం షిండే వెల్లడించారు.

## నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి




నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి గద్దెనెక్కను న్నారు. కేపీ శర్మ ఓలి రేపు నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నేపాల్ లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండగా... ఒప్పందం ప్రకారం అధికార బదలాయింపునకు మాజీ ప్రధాని ప్రచండ అంగీకరించకపోవడం, ఆయనకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) మద్దతు ఉపసంహరించుకోవడం తెలిసిందే. దాంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి దిగిపోక తప్పలేదు. దాంతో, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)... నేపాల్ కాంగ్రెస్ తో జట్టు కట్టి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే కేపీ శర్మ ఓలిని ప్రధాని పదవి

## కార్పొరేట్స్ కంటే మిడిల్ క్లాస్‌పైనే అధిక పన్నుల భారం

**న్యూఢిల్లీ:** కార్పొరేట్ కంపెనీల కంటే మధ్యతరగతి ప్రజానీకమే అధికంగా పన్నులు(%ఖుఇ%) చెల్లిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. మిడిల్ క్లాస్ ప్రజలు భారీ పన్నుల భారం మోస్తుంటే, కార్పొరేట్ పన్నులు తగ్గించడం ద్వారా రూ.2 లక్షల కోట్ల మేరకు బిలియనీర్ల జేబులు నింపారని అన్నారు. "జూలై 23న కేంద్ర బడ్జెట్ రాబోతోంది. దానికి ముందే పన్ను వసూళ్ల గణాంకాలు వెల్లడయ్యాయి. 2024 ఏప్రిల్ 1 నుంచి జూలై 1 వరకూ ఆదాయం పన్ను వసూళ్లు 3.61 లక్షల కోట్లు కాగా, స్థూల కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.2.65 లక్షల కోట్లుగా ఉంది. కంపెనీలు కంటే వ్యక్తులు అత్యధికంగా పన్నులు చెల్లిస్తున్నారని తాము చాలాకాలంగా చెబుతూ వస్తున్నదే నిజమని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయి" అని జైరామ్ రమేష్ తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో మొత్తం పన్ను వసూళ్లలో వ్యక్తిగత ఆదాయం పన్ను 21 శాతం ఉండగా, ఇప్పుడది 28 శాతానికి పెరిగిందని వివరించారు. ఇదే సమయంలో కంపెనీలు చెల్లించే కార్పొరేట్ పన్ను వాటా 35 శాతం నుంచి



26 శాతానికి పడిపోయిందని చెప్పారు. 2019లోనూ కార్పొరేట్ పన్నును కేంద్రం తగ్గించిందని, కానీ ఆశించిన మేరకు ప్రైవేటు పెట్టుబడులు పెరగడానికి బదులు తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ సారథ్యంలోని యూపీఏ హయాంలో 35 శాతంగా ఉన్న జీడీపీ 2014-24 మధ్య 29 శాతం కంటే తగ్గిపోయిందన్నారు.

## అసత్య ప్రచారంతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న ఇండియా కూటమి

విపక్ష ఇండియా కూటమి అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోందని కేంద్ర మంత్రి, మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు. రాంచీలో ఆదివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జార?ండ్‌లో కాంగ్రెస్, జేఎంఎం సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. జార?ండ్‌లో వారు ఐదేండ్ల పాలనను పూర్తిచేసుకుంటున్నారని, ఐదేండ్ల హయాంలో వారి విజయాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. జేఎంఎం మేనిఫెస్టోలో 144 హామీలు ఇచ్చారని, కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 317 వాగ్దానాలు చేసిందని, వీటిలో ఐదేండ్ల పాలనలో ఎన్ని హామీలు నెరవేర్చారో వారు వెల్లడించాలని శివరాజ్ చౌహాన్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్, జేఎంఎం సర్కార్ తొక్కిపెట్టిందని దుయ్యబట్టారు. సమాజంలో అన్ని వర్గాలనూ సంకీర్ణ పాలకులు విస్మరించి మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని




ఆరోపించారు. ఎలాంటి హామీ లేకుండా ఏ ఒక్క మహిళకూ వారు రుణాలు ఇవ్వలేదని విమర్శించారు. ఈ ఏడాది జరగనున్న జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పాలక కూటమికి భంగపాటు తప్పదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీ మెరుగైన ఫలితాలు రాబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హమ్మయ్య! తెరుచుకున్న పూరీ రత్న భాండాగారం

**గోపాల్‌పూర్ :** ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరుచుకుంది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు ఆ రహస్య గదిని తెరిచారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఒడిశా సీఎం కార్యాలయం ప్రకటన వెలువరించింది. మొత్తం 11 మంది మాత్రమే లోపలికి వెళ్లారు. వీరిలో రత్న భాండాగారంపై ఒడిశా ప్రభుత్వం నియమించిన కమిటీ ఛైర్మన్ జస్టిస్ బిశ్వనాథ్ రథ్, ఆ కమిటీ సభ్యుడు సీబీకే మహంతి, ఆలయ పాలనాధికారి అరవింద పాడి, పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్, పురావస్తుశాఖ ఇంజినీర్ ఎన్‌సీ పాల్, పూరీ రాజప్రతినిధితో పాటు ఐదుగురు ఆలయ సేవాయత్‌లు ఉన్నారు. లోపల విషసర్పాలు ఉంటాయన్న అనుమానాల నేపథ్యంలో పూరీ రత్న భాండాగారంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రత్న భాండాగారం తెరవనున్న నేపథ్యంలో శ్రీక్షేత్రంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండిచా మందిరానికి వెళ్లి జగన్నాథుడి అనుమతి తీసుకున్నారు. అనంతరం లోకనాథ ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. అక్కడ ఆజ్ఞమాల (పూలమాల) తీసుకుని శ్రీచక్రం (ఖజానా గది) వద్దకు చేరుకున్నారు. అంతకుముందు శ్రీచక్రానికి రక్షగా ఉన్న విమలాదేవి, మహాలక్ష్మి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆ తల్లుల అనుమతితో రత్న భాండాగారం తెరిచారు. గదిలో సర్పాలు ఉన్నాయనే అనుమానంతో ముందు జాగ్రత్తగా స్నేక్ హెల్ప్‌లైన్, 40 మందితో కూడిన ఓడీఆర్‌ఏఎఫ్ బందాలను ఆలయం వెలుపల సిద్ధంగా ఉంచారు. అవసరమైతే వీరిని లోపలికి తీసుకెళ్లనున్నారు. రత్న భాండాగారాన్ని చివరిసారిగా 46 ఏళ్ల క్రితం 1978లో తెరిచారు. సంపద ఉన్న పెట్టెలు జీర్ణావస్థలో ఉంటే మార్చేందుకు వీలుగా 15 చెక్క పెట్టెలను అధికారులు సిద్ధం చేయించారు. వాటిలో ఆరింటిని ఆ గది వద్దకు ఆదివారం ఉదయం తరలించారు. శ్రీక్షేత్రంలో జగన్నాథునికి నిత్యం 119 మూలికా సేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు కలగకుండా భాండాగారం తెరిచేందుకు అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేశారు. ఈసారి లెక్కింపు తర్వాతే జగన్నాథుని ఆభరణాల విలువపై అంచనాకు వచ్చే అవకాశం ఉంది. రత్న భాండాగారంలోని సంపదను మరోచోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్య లెక్కించే వీలుంది. ఆభరణాల లెక్కింపు తదితర ప్రక్రియనంతా ఒడిశా ప్రభుత్వం డిజిటలైజేషన్ చేయనుంది. ప్రస్తుతం పూరీలో రథయాత్ర జరుగుతోంది. 19 వరకు జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపల ఉంటారు. ఈ నేపథ్యంలో చేపట్టనున్న లెక్కింపునకు ఎన్ని రోజులు పడుతుంది?అనేది అధికారులు చెప్పలేకపోతున్నారు. భాండాగారం మరమ్మతులు, లెక్కింపు ఒకేసారి జరగనుందా? అనే వివరాలపై స్పష్టత రాలేదు.

**ఆభరణాలు ఐదు పెట్టెల్లో రహస్యంగా..**

పూరీ జగన్నాథుని ఆభరణాలను ఐదు పెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం మూడేళ్లు లేదా ఐదేళ్లకోసారి ఈ గది తలుపులు తెరిచి సంపద లెక్కించేవారు. చివరిసారిగా 1978లో లెక్కించగా.. 70 రోజులు పట్టింది. అప్పట్లో కొన్నింటిని వదిలేయడంతో లెక్కలపై సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదులు జీర్ణావస్థకు చేరి, వర్షపు నీరు లీకై గోడలు బీటలు వారుతున్నందున మరమ్మతులు చేయాలని కోర్టులు 2018లోనే పురావస్తు శాఖను ఆదేశించాయి. 2019 ఏప్రిల్ 6న నాటి నవీన్ పట్నాయక్ సర్కారు నియమించిన 13 మందితో కూడిన అధ్యయన సంఘం తలుపులు తెరవడానికి వెళ్లగా, రహస్య గది తాళపుచెవి కనిపించలేదు. దీంతో సభ్యులు వెనుదిరిగారు. తర్వాత మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధ్యయనానికి ప్రభుత్వం జస్టిస్ రఘువీర్‌దాస్ కమిటీని నియమించింది. ఇంతలో డూప్లికేట్ తాళపుచెవి పూరీ కలెక్టరేట్ ట్రెజరీలో ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు

## మోదీపై హింసకు ప్రేరేపించేలా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ : బీజేపీ




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం తో పోలిక తీసుకొస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ నేత అమిత్ మాల్వియ విమర్శలతో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీపై హింసకు రాహుల్ గాంధీ ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీపై దాడిని ప్రేరేపించేలా, హింసను సమర్థించేలా పలుమార్లు రాహుల్ గాంధీ ప్రధానికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. 2022లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న పంజాబ్‌లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా తలెత్తిన భద్రతా వైఫల్యాన్ని ఈ సందర్భంగా అమిత్ మాల్వియ ప్రస్తావించారు. ఉద్దేశపూర్వకంగానే నాటి పంజాబ్ ప్రభుత్వం ప్రధాని భద్రతపై రాజీపడిందని చెప్పుకొచ్చారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నాన్ని అంతకుముందు రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఖండించారు. ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిందని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రకటించింది. దుండగుడు కాల్పులు జరిపిన ప్రాంతాన్ని ఇంకా అనుమానిత స్థలంగానే పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ సాయంత్రం పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎఫ్‌బీఐ స్పెషల్ ఏజెంట్ కెవిన్ రొజెక్ అన్నారు. దుండగుడు కాల్పులు జరిపిన ప్రదేశంలో కొన్ని అనుమానిత ప్యాకేజీలను గుర్తించినట్లు వెల్లడించారు. అవన్నీ పేలుడు పదార్థాలుగానే తాము భావిస్తున్నామన్నారు.

## చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన ఆర్మీ... ముగ్గురు టెర్రరిస్టుల కాల్చివేత



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత ఆర్మీ ఆదివారంనాడు భగ్నం చేసింది. ముగ్గురు టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఘటనా స్థలి నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. కెరన్ సెక్టార్‌లోని ఎల్‌ఓసీ వెంబడి చేపట్టిన చొరబాటు నిరోధక ఆపరేషన్‌లో భాగంగా ముగ్గురు టెర్రరిస్టులను మట్టుబెట్టినట్టు చినార్ కార్ప్స్... సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. జమ్మూకశ్మీర్‌లో గత కొద్దివారాలుగా పలు చొరబాటు యత్నాలు, టెర్రరిస్టు దాడులు చోటుచేసుకున్నాయి. కథువా, దోడా,రియాసి, ఉదంపూర్ జిల్లాలను టార్గెట్‌గా చేసుకుని గత నెలరోజులుగా జరిగిన దాడుల్లో 15 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 9 మంది యాత్రికులు, ఆరుగురు భద్రతా సిబ్బంది ఉన్నారు. మరో 46 మంది గాయపడ్డారు. అమర్‌నాథ్ వార్షిక యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులు జమ్మూకశ్మీర్ బేస్ క్యాంపుకు వస్తుండటంతో ఉగ్రవాదులు తెగబడుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాల్పులు.. చికిత్స పొందుతున్న రోగి మృతి




న్యూఢిల్లీ: ప్రభుత్వ ఆసుపత్రిలో కాల్పులు జరిగాయి. చికిత్స పొందుతున్న ఒక రోగి ఈ కాల్పుల్లో మరణించాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఖజూరి ఖాస్ ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల రియాజుద్దీన్ కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. జూన్ 23న గురు తేగ్ బహదూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. మూడో అంతస్తులోని వార్డులో చికిత్స పొందుతున్నాడు. కాగా, ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో వార్డులోని బెడ్‌పై ఉన్న రియాజుద్దీన్‌కు ఒక డాక్టర్ కట్టుకడుతున్నారు. ఇంతలో 18 ఏళ్ల యువకుడు అతడి వద్దకు వచ్చాడు. వెంట తెచ్చిన గన్‌తో రియాజుద్దీన్‌పై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఇది చూసి ఆ వార్డులోని రోగులు, వైద్య సిబ్బంది భయాందోళన చెందారు. మరోవైపు బుల్లెట్ గాయాలైన రియాజుద్దీన్ బెడ్‌పై కుప్పకూలాడు. రక్తం మడుగులో మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కాగా ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద భద్రతను సమీక్షిస్తామని ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. కాల్పుల సంఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కర్ణాటకలో పది వేలకు చేరిన డెంగ్యూ కేసులు..




**బెంగళూరు:** కర్ణాటకలో డెంగ్యూ వ్యాధి మరింతగా వ్యాపిస్తోంది. కేసుల సంఖ్య పది వేలకు చేరుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు 9,000కుపైగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ వ్యాధి బారిన పడి ఇప్పటి వరకు ఏడుగురు మరణించారు. జులై 13 వరకు 66,298 మందికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 9,082 మందికి పాజిటివ్‌గా తేలింది. గత 24 గంటల్లో 2,557 మందిని పరీక్షించగా, 424 మందికి డెంగ్యూ పాజిటివ్‌గా నమోదైంది. జ్వరం వల్ల 353 మంది ఆసుపత్రిలో చేరారని, వారిలో 119 మంది గత 24 గంటల్లో ఆసుపత్రి పాలయ్యారని వైద్యాధికారులు తెలిపారు. కాగా, జనవరి నుంచి జులై 13 వరకు రాజధాని బెంగళూరు ప్రాంతాల్లో 2,830 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా 110 మంది ఆసుపత్రి పాలయ్యారు. గత 24 గంటల్లో కొత్తగా 202 డెంగ్యూ కేసులు నమోదు కావడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు చిక్కమగళూరులో జులై 13 వరకు 599 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా నమోదైన కేసుల్లో రెండో స్థానంలో ఈ నగరం ఉంది. 5,725 మంది పెద్దలకు డెంగ్యూ పరీక్ష నిర్వహించగా 18 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అలాగే సంవత్సరం నుంచి 18 ఏళ్ల లోపు వయస్సున్న 3,203 మంది పిల్లలు, ఏడాది లోపు వయస్సున్న 154 మంది శిశువులకు కూడా డెంగ్యూ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు వెల్లడించారు.

# డీఎస్సీ రద్దు కుదరదు..

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు( ఆదివారం) గాంధీభవన్‌లో భట్టివిక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. పదేళ్లు డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్లకోసం తాపాత్రయ పడ్డారని విమర్శించారు. 5వేల నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించకపోవడంతో తమ ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తుచేశారు.

16వేల టీచర్ పోస్టులుఖాళీగా ఉన్నట్టు గుర్తించామని, 19,718 టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టామని వివరించారు. ఇప్పటికే అభ్యర్థులు హాల్ టికెట్లు 2లక్షల 500కు పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం 2లక్షల 79వేలమంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కొంతమంది పోస్ట్‌పోన్ చేయమని ధర్నాలు చేస్తున్నారని అలా చేయడం తగదని దీనివల్ల అభ్యర్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాగానే గ్రూప్ 1పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ప్రకటించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించామని అన్నారు.

గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ ఫోన్ చేసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం మళ్లీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్లీ తాము షెడ్యూల్ చేశామని అన్నారు. ఇవన్నీ నిరుద్యోగులకు నష్టం కలగొద్దని తమ ప్రయత్నమని వివరించారు. ఇవి కాక వివిధ శాఖల్లో పోస్టులు 13321 టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నామని తెలిపారు. డీఎస్సీని కూడా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. అందరూ మంచిగా ప్రిపేరై ఉద్యోగాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



**జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతాం**

ప్రకటించిన షెడ్యూల్ మేరకు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సమయం వృథా చేయకుండా డీఎస్సీకి ప్రిపేర్ కావాలని ఆయన సూచించారు. గాంధీ భవన్‌లో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

11 వేల ఉపాధ్యాయ ఖాళీలను త్వరలో భర్తీ చేయబోతున్నాం. త్వరలో మరికొన్ని ఖాళీలతో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. జాబ్ క్యాలెండర్ విడుదల ప్రక్రియను వేగవంతం చేశాం. గత ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్ మాసంలో 5 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 1,75,527 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 5 వేల పోస్టులకు, మరో 6000 కలిపి 11 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. మొత్తంగా 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే 2 లక్షల 5 వేల మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

మేం లోతుగా అధ్యయనం చేయగా ప్రస్తుతం వెలువరించిన 11,000 ఉద్యోగాలు పోగా, మరో ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఈ ఐదువేల ఖాళీలతో పాటు మరికొన్ని ఖాళీలను కలిపి మరో డీఎస్సీ నిర్వహిస్తాం. నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వం తరచూ డీఎస్సీ నోటిఫికేషన్‌లు వేస్తూనే ఉంటుంది. ఇటీవల రాష్ట్రంలో 19 వేల మంది పైచిలుకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 34,000 మంది ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించామని భట్టి విక్రమార్క తెలిపారు.

# డౌన్‌మెరిట్ లేనట్టే.. మళ్లీ బ్యాక్‌లాగ్

**గురుకుల పోస్టుల్లో డౌన్‌మెరిట్ కల్పిస్తామని ఆశలు.. ఇప్పుడు నోటిఫికేషన్ ప్రకారమేనని ప్రకటన**

**స్వయంగా వెల్లడించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**గురుకుల అభ్యర్థుల్లో ఆందోళన**

**హైదరాబాద్ :** గురుకుల పోస్టుల్లో బ్యాక్‌లాగ్ లేకుండా చూస్తామని, వెయిటింగ్ జాబితా అమలును పరిశీలిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కాడెత్తేసింది. నోటిఫికేషన్ ప్రకారమే పోస్టులు భర్తీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా చేసిన ప్రకటనే అందుకు నిదర్శనం. దీంతో గురుకుల అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

**చాలా పోస్టులు భర్తీకాని పరిస్థితి..**

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో 9,210 పోస్టుల భర్తీ ప్రక్రియను తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్)కు అప్పగించిన విషయం తెలిసిందే. డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీకి కామన్ పేపర్లను పెట్టడం, డిసెండింగ్ ఆర్డర్ పాటించకపోవడంతో చాలా పోస్టులు భర్తీకాని దుస్థితి నెలకొన్నది. ఇదే విషయమై అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితాలను వెల్లడించి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తూనే ఉన్నాయి. పోస్టులు బ్యాక్‌లాగ్ కాకుండా ఉండేందుకు డౌన్‌మెరిట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలకు దిగారు. నోటిఫికేషన్ ప్రకారమే పోస్టులను భర్తీ చేస్తామని సీఎం ప్రకటించడంతో అభ్యర్థుల ఆశలన్నీ గల్లంతయ్యాయి. గురుకుల పోస్టుల భర్తీకి సంబంధించి ట్రిబ్ జారీచేసిన నోటిఫికేషన్‌లోని పేరా 5(1)లో జీవో 81 ప్రకారం వెయిటింగ్ లిస్టు విధానం లేదు. భర్తీ కాని, అభ్యర్థులు జాయినింగ్ కాని ఖాళీలను క్యారీఫార్వర్డ్ చేసి రాబోయే నోటిఫికేషన్ ద్వారా నింపాల్సి ఉంటుంది.



**జేఎల్‌తో మరిన్ని ఖాళీలు..**

డీఎల్, జేఎల్, పీజీటీ పోస్టులకు సమాన అర్హతలున్నాయి. చాలా మంది పీజీటీతోపాటు జేఎల్, డీఎల్‌కూ హాజరయ్యారు. వారిలో చాలా మంది ఒకటికి మించి పోస్టులకు ఎంపికయ్యారు. దీంతో ఉన్నతస్థాయి పోస్టును ఎంచుకుని మిగిలిన పోస్టులను వదులుకున్నట్టు తెలుస్తున్నది. పీజీటీ పోస్టుల్లోనే 70 శాతం మిగిలిపోనున్నట్టు సమాచారం. గురుకులాల్లోని పోస్టులకు పరీక్ష రాసిన అభ్యర్థుల్లో అందరూ జేఎల్ పోస్టులకు సైతం హాజరయ్యారు. గురుకులాల్లో పోస్టులు సాధించిన అభ్యర్థులే ఇందులోనూ ఎంపికైనట్లు తెలుస్తున్నది. జేఎల్ పోస్టులకే మొగ్గుచూపే అవకాశముంది. ఈ నేపథ్యంలో గురుకుల పోస్టుల్లో మరిన్ని ఖాళీలు మిగిలే అవకాశముంది.

**మరో నోటిఫికేషన్‌కు మొగ్గు..**

డౌన్‌మెరిట్ ఆపరేట్ చేసి పోస్టులు బ్యాక్‌లాగ్ కాకుండా చూసే అవకాశమున్నా కాంగ్రెస్ సర్కార్ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులన్నీ క్యారీ ఫార్వర్డ్ చేయాలని చూస్తున్నది. ఆ పోస్టులతోపాటు ఇప్పటికే సొసైటీల వారీగా గతంలోనే మంజూరైన పోస్టులన్నింటినీ కలిపి మరో నోటిఫికేషన్ ఇచ్చి తమ ఖాతాలో వేసుకోవాలని యోచిస్తున్నది.

**2016లో డౌన్‌మెరిట్ కల్పించిన బీఆర్ఎస్ సర్కార్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 81ను పక్కన పెట్టి 2016లో వన్ టైం రిలాక్సేషన్ కింద డౌన్‌మెరిట్ ఆపరేట్ చేసి పోస్టులను భర్తీ చేసింది. ప్రస్తుత పోస్టుల్లోనూ బ్యాక్‌లాగ్ లేకుండా డౌన్‌మెరిట్ కల్పించే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కులవృత్తులకు ప్రోత్సాహకాలు

-మొదటిపేజీ తరువాయి

ఏమున్నాయని, తన అంగీ, లాగు అమ్మినా ఏమీ రాదని వ్యాఖ్యానించారు. పదేళ్లు ఏమీ చేయనివారు ఉన్నదంతా అమ్ముకొని ఊడ్చుకుపోయారని, రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రాన్ని దివాలా తీయించారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "ఏ గూట్లో చేయి పెట్టినా అప్పుల కాగితమే బయటకు వస్తోంది. గతంలో సంవత్సరానికి రూ.6500 కోట్ల అప్పు కట్టేది ఉండె. ఇయ్యాల ప్రతి నెలా మొదటి తారీకున రూ.7 వేల కోట్లు వడ్డీయే కడుతున్నం. ఏటా రూ.72 వేల కోట్లు మిత్తి కట్టనీకే అయితుంది. సంసారం అప్పులపాలైంది. ఒక్కటొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నం" అని సీఎం తెలిపారు. అమెరికాలోని న్యూయార్క్ నగరం తరహాలో మహేశ్వరంలో మరో మహానగరాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల్లో విశ్వవిద్యాలయాలు, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో రాచకొండ గుట్టల పక్కనున్న తండాల్లోకి వెళ్లానని, ఊటీ కంటే అద్భుతమైన వాతావరణ పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని షూటింగ్‌లకు హబ్‌గా మార్చబోతున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ పట్టనుందని, ప్రపంచంలోనే అద్భుత పర్యాటక క్షేత్రంగా జిల్లాను తీర్చిదిద్దుతామని ప్రకటించారు. హయత్‌నగర్ వరకు త్వరలో మెట్రో రాబోతోందని, అటు అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ఎలాంటి అంతరాయం లేకుండా రాకపోకలు సాగించేలా మెట్రో రైల్‌ను విస్తరిస్తున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో భూమి బంగారమైందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎకరం రూ.100 కోట్లు పలుకుతోందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో అభివృద్ధి మరింతగా పరుగులు పెడుతుందన్నారు.

**బలహీనవర్గాలు పాలకులుగా ఎదగాలి**

బలహీనవర్గాలు పాలకులుగా మారాలంటే ఏకైక మార్గం చదువేనని సీఎం అన్నారు. ఇందుకోసం వైఎసఆర్ ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఈ ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగిస్తోందన్నారు. "కుల వృత్తులను నమ్ముకొని మీరు కష్టపడుతున్నరు. మీ పిల్లలను ఉన్నత విద్యావంతులను చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలి. చట్టసభల్లో శాసనాలు చేసే స్థాయికి మీ పిల్లలు ఎదగాలి" అని రేవంత్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అకాశాలు రాకపోవచ్చని, కుల వృత్తుల బలోపేతానికి చర్యలు తీసుకోవడం ద్వారా కుటుంబాలను నిలబెట్టినట్లవుతుందని చెప్పారు. వన మహోత్సవంలో భాగంగా కొత్తగా నిర్మించే రోడ్ల పక్కన, చెరువు కట్టలపై, కాలువల వెంట, సాగునీటి ప్రాజెక్టుల వద్ద తాటి చెట్లు, ఈత చెట్లు నాటేలా అటవీ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు సీఎం సూచించారు. ఇరిగేషన్ విభాగంతో ఈ విషయంపై చర్చించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటే తాటి, ఈత వనాల కోసం కేటాయించేందుకు అభ్యంతరం లేదన్నారు. మరణించిన, గాయపడిన గీత కార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.7.90 కోట్లను వెంటనే విడుదల చేస్తామని ప్రకటించారు. ఎవరెస్ట్ ఎక్కిన మాలావత్ పూర్ణ బృందం అనుభవం గౌడన్నలకు ఉపయోగపడతుందన్నారు.

**వాళ్ల ఉద్యోగాలు ఊడుతాయి**

"స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేయకపోతే వాళ్ల ఉద్యోగం ఊడుతది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలను గెలిపించుకుంటేనే మనకు బలం. అందరం కలిసి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నం.. పదేళ్లు కష్టపడి కాపాడుకుందాం.. అభివృద్ధి చేసుకుందాం" అని రేవంత్ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాటి, ఈతకు సంబంధించి 80 బైప్రొడక్టుల విషయంపై ఆలోచిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాగా, గడిచిన పదేళ్లలో గీతకార్మికులకు ఎలాంటి సహకారం అందలేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అన్నారు. నీరా, తాటికల్లును సహజ ఉత్పత్తులుగా అమ్ముకునేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సభ ముగుస్తున్న సమయంలో కొందరు మధ్యాహ్న భోజన కార్మికులు లేచి నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని ఏమీ అనవద్దని, వారి సమస్యలను ఎమ్మెల్యేకు, ఎంపీకి తెలపాలని సూచించారు. సీఎం సభలో కూర్చున్న సమయంలో వీఐపీ గ్యాలరీ నుంచి ఓ మహిళ లేచి వినతి పత్రం చూపించగా వారి వద్దకు వెళ్లి తీసుకోవాలని తన సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి రేవంత్ సూచించారు.

**నిరుద్యోగులూ.. మీ బాధలు చెప్పండి!**

నిరుద్యోగుల బాధలు వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "నిన్న, మొన్న మా పిల్లలు కూడా పరీక్షలు వాయిదా వేయండని కోరుతున్నరు. మీ బాధలు వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పిల్లలు రోడ్డెక్కే బదులు.. మంత్రులను కలవండి. సాధక బాధకాలుంటే చెప్పండి. తప్పకుండా విని సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది" అని చెప్పారు. నిరుద్యోగులతో మాట్లాడి.. వారి ఇబ్బందులు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు.

**సేఫ్టీ కిట్ బాగుందా**

లష్కర్‌గూడ గ్రామంలోని వనంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈత చెట్టును నాటిన అనంతరం.. కాటమయ్య రక్షక కవచాలను ధరించిన గీత కార్మికులు చెట్టుపై ప్రమాదం జరిగితే కవచాలు ఎలా కాపాడుతాయో ప్రయోగాత్మకంగా చూపించారు. కొంతమంది కార్మికులు కవచాలు ధరించి చెట్టు ఎక్కి మోకును వదిలేసి వేలాడారు. ఈ సందర్భంగా కార్మికులు తాటిచెట్టుపై ఉండగానే వారితో సీఎం మాట్లాడారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బ్యాంక్ లోనా?

-మొదటిపేజీ తరువాయి

మీ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో ప్రజా తీర్పు కోరే దమ్ముందా?' అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలు తమ అక్రమాస్తులను కాపాడుకోవడానికే అధికార పార్టీలో చేరుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నామని వల్లించడం సిగ్గుచేటన్నారు. దొంగ హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కొందరేమో అధికారం ఎకడుంటే ఆ పార్టీలోకి జంప్ అవుతున్నారని విమర్శించారు. బీజేపీలో చేరేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నా.. రాజీనామా చేసి రావాలని చెబుతున్నామని, ఇదే తమ విధానమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ మోసాలు, దొంగ హామీలను ప్రజలుగుర్తిస్తున్నారని.. అశోక్‌నగర్‌లో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనే ఇందుకు నిదర్శనమని అన్నారు.

## నిరుద్యోగులే గద్దె దింపుతారు

**అణచివేయాలని చూస్తే అగ్గిపుట్టిస్తం**

**మీరు మాట్లాడితే ఉద్యమం.. బీఆర్ఎస్ మాట్లాడితే కుట్రనా?**

**నిరుద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు**

**నిరుద్యోగులకు బీఆర్ఎస్ మద్దతు**

**బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి**



**హైదరాబాద్ :** ఊరూరా తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన నిరుద్యోగులే ఆ పార్టీని గద్దెదింపుతారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగులు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ గడ్డ మీద పుట్టిన ప్రతిబిడ్డకు తెగింపు, తెగువ ఉంటాయని, అణచివేయాలని చూస్తే అగ్గి పుట్టిస్తామని హెచ్చరించారు. తక్షణమే వారి డిమాండ్లను నెరవేర్చడానికి చర్చలు జరపాలని సూచించారు. ఆదివారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగుల వెనుక బీఆర్ఎస్ ఉండి కుట్రలు చేస్తున్నదంటూ ముఖ్యమంత్రి ఆరోపించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలు చీప్‌గా ఉన్నాయని, ఆయన స్థాయికి తగ్గట్టుగా లేవని మండిపడ్డారు. నిరుద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడటం తగదని హితవు పలికారు. నాడు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల కోసం మాట్లాడితే ఉద్యమం.. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ మాట్లాడితే కుట్రనా? అని నిలదీశారు. అశోక్‌నగర్‌లో జరిగిన నిరసన నిరుద్యోగుల చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. నిరుద్యోగులు తిన్నది అరగక దీక్షలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం తగదని మండిపడ్డారు. మోతీలాల్‌నాయక్, బక జడ్సన్, అశోక్ ఆమరణ నిరహార దీక్షలు చేస్తే వాళ్లు ఏం పరీక్షలు రాశారని సీఎం అనడం ఏమిటని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై కొట్లాడిన రేవంత్‌రెడ్డి నాడు ఏ పరీక్ష రాశారో చెప్పాలని నిలదీశారు. నీట్ గురించి మాట్లాడిన రాహుల్‌గాంధీ ఆ పరీక్ష రాశారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ మద్దతు కచ్చితంగా ఉంటుందని స్పష్టంచేశారు. పంచాయతీ కార్మికులు, 108 సిబ్బంది ఎవరు పోరాటం చేసినా మద్దతు ఇస్తామని తెలిపారు.

**గ్రూప్-2కు డీఎస్సీకి ఒక్కరోజే తేడా**

గ్రూప్-2 పరీక్షకు, డీఎస్సీ పరీక్షకు ఒకరోజు మాత్రమే తేడా ఉన్నందునే డీఎస్సీకి ప్రిపేర్ అయ్యేవాళ్లు వాయిదా వేయాలని కోరుతున్నారని రాకేశ్‌రెడ్డి చెప్పారు. డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని కోరిన కోదండరాం కూడా అజ్ఞానా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నదని, ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కవాతు చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టులపై పోలీసులు దాడులు చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. 'రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదు. పోలీసుల పాలన, పరిపక్వత లేని పాలన. పైశాచిక పాలన, పైరవీల పాలన' అని ధ్వజమెత్తారు. ప్రజాపాలన అని చెప్తున్న రేవంత్‌కు ఇంత పంతం ఎందుకు? అని నిలదీశారు.

## ముందుకు సాగని బదిలీలు!

-మొదటిపేజీ తరువాయి

నిషేధాన్ని ఎత్తివేస్తూ ఈ నెల 3న సర్కారు జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. 16 రోజుల్లో ప్రక్రియ పూర్తయ్యేలా ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రక్రియంతా పూర్తయ్యి ఈ నెల 19, 20 తేదీల్లో బదిలీల ఉత్తర్వులు విడుదల కావాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు విద్యాశాఖలోని పలు హెచ్‌వోడీల్లో మార్గదర్శకాలే విడుదల కాలేదు. దీంతో బదిలీలు సకాలంలో జరుగుతాయా? లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికిప్పుడు మార్గదర్శకాలు విడుదలైతే ప్రక్రియ పూర్తయ్యేందుకు 10 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో మరో 5 రోజులు గడువు పొడగించాలని కోరనున్నట్లు తెలిసింది.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



**సుల్తాన్‌బజార్ :** విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఆబిడ్స్‌లోని రెడ్డి బాలుర వసతి గృహంలోని ఆడి టోరియంలో రెడ్డి జన సంఘం (ఆబిడ్స్) ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరానికి చెందిన ఇంజినీరింగ్, మెడికల్, గ్రాడ్యు యేషన్‌లో మెరిట్ సాధించిన 353 మంది విద్యార్థులకు రూ.30 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మొదట రాజా బహదూర్ వెంకటరామ్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్న రెడ్డి జన సంఘం కృషి అభినంద నీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, నల్లగొండ ఎంపీ కుందూరి రఘువీర్‌రెడ్డిని జన సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి నర్సింహారెడ్డి సలహాదారులు ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి, కోశాధికారి కాశిరెడ్డి పాండురంగాకరెడ్డితో కలిసి ఉపకార వేతనాల దాతలు డాక్టర్ మహిపాల్ రెడ్డి, ఆర్‌జేఎస్ సుకన్యారెడ్డి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బాలకృష్ణారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి జన సంఘం అబిడ్స్ ఉపాధ్యక్షుడు తీగల బాల్‌రెడ్డి, సుకన్యారెడ్డి, స్వరూపారాణి, కార్యదర్శి డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, కో శాధికారి వీరారెడ్డి, సభ్యులు తీగల మోహన్‌రెడ్డి, మర్రి ప్రభాకర్‌రెడ్డి, భారతి, మర్రి వామన్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, టాంకాం మాజీ చైర్మన్ బోయపల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తుతున్న వర్షం..

## లోతట్టు ప్రాంతాలు జలమయం..





ప్రజావినికిడి(ఎల్బీనగర్): నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడిమెట్ల, సికింద్రాబాద్,బేగంపేట్ బోయిన్పల్లి, ప్యారడైజ్, చిలకలగూడ, ప్యాట్నీ, మారేడుపల్లి, అడ్డగుట్ట సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.రోడ్లపై పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు విద్యుత్ సరఫరా సైతం నిలిపివేశారు.హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం టీమ్‌లతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాళాల వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. ఈదురు గాలులకు చెట్లు విరిగే ప్రమాదం ఉన్నందున ఈవీడీఎం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. భారీ వర్షం పడుతున్న నేపథ్యంలో అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలని ఆమ్రపాలి కోరారు. డీఆర్ఎఫ్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనవసరంగా ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావద్దని జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రజలకి హెచ్చరికలు జారీ చేశారు.




# 14వ ఇన్స్టాలేషన్ డే

ప్రజావినికిడి (షాద్ నగర్) ఆదివారం రోజు షాద్ నగర్ పట్టణంలో సాయిరాజా కన్వెన్షన్ హాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ 14వ ఇన్స్టాలేషన్ నైట్ డేను అధ్యక్షుడు జి.నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా లయన్ జూలూరు రఘు లయన్ దండు శరత్ చంద్రబాబు గారు ముఖ్య అతిథులుగా లయన్ మంచిరేవుల సాయి కృష్ణ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అర్ నాగ వర్ధన్ రెడ్డి ఎల్కుర్తి శ్రీనివాసులు లయన్ తిప్ప శ్రీను లయన్ గాదం రమేష్ లయన్ మల్చలం మురళి అశోక్ రామచంద్రయ్య కొండోజు వంశీకృష్ణ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి ప్రతీక బోనాల ఉత్సవాలు

**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 68 అమ్మవారి దేవాలయలకు 20.06 లక్షల చెక్కు అందజేసిన.. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జూలై 14:
బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల 68 అమ్మవారి దేవాలయలకు మంజూరు.అయినా 20.06 లక్షల చెక్కు లని ఎస్.ఎఫ్.సి.చేర్మెన్ రాజయ్య కలిసి ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగందన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గ ప్రజలంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఆలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రజక నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ బకాయిలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలి..

**రాచమల్ల బాలకృష్ణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు..**



ప్రజావినికిడి,(ఉప్పల్):
ఆదివారంతెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పిర్జాదిగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘ%శీ% అధ్యక్షులు మాచర్ల రవి ఆధ్వర్యంలోపిర్జాదిగూడలో సమావేశం ఏర్పాటు చేయడమైనదిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ హాజరైనారు.వారు మాట్లాడుతూ,
నాయి బ్రాహ్మణ రజకులకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తు 250 యూనిట్ల పథకం సంబంధించిన 100 కోట్లువెంటనే చెల్లించి వృత్తిదారులకు ఉపాధి కల్పించిన ఉచిత విద్యుత్తు పథకం ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అనేక జిల్లాలలో నాయి బ్రాహ్మణులను రజకులను బిల్లులు కట్టాలని వేధిస్తున్నారని కనెక్షన్ కట్ చేస్తున్నారని వృత్తిదారుల ఆవేదన వ్యక్తం చేశారు.నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ను కార్పొరేషన్గా మార్చి పాలక మండలి నియమించాలని వచ్చే బడ్జెట్లో 250 కోట్లు కేటాయించాలని50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్‌వృత్తి చేసుకుంటూ మరణించిన వారికి 5 లక్షల రూపాయలు జీవిత బీమా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగెటప్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి గోలనుకొండ అశోక్‌రాష్ట్ర నాయకులు చందు శ్రీనివాస్‌పిర్జాతిగూడ ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి వైస్ ప్రెసిడెంట్ శ్రీరాములు నరేష్ కోశాధికారి పగిడి పాల స్వామి సలహాదారులు జంపాల శ్రీనివాస్ కొత్వాల రవి వర్కింగ్ ప్రెసిడెంట్ వేయికళ్ల రాజు శ్రీరాములు భూషణంతదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అబద్దపు హామీలు..రాజకీయ మోసం :కిషన్ రెడ్డి



**హైదరాబాద్ జులై 14,ప్రజావినికిడి:**
కాంగ్రెస్ అంటేనే అబద్దపు హామీలు, రాజకీయ మోసమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. గత పాలనలో లీకేజీలతో యువత ద్రోహానికి గురైతే, ఇప్పుడు మోసంతో నిర్లక్ష్యానికి గురయ్యారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గ్రూప్స్ పరీక్షలు వాయిదా వేయాలని శనివారం రాత్రి అశోక్ నగర్‌లో నిరుద్యోగుల ర్యాలీ చేపట్టిన దానిపై స్పందించిన ఆయన ర్యాలీకి సంబందించిన వీడియోను ట్విట్టర్‌లో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దీనిపై కాంగ్రెస్ అంటేనే అబద్దపు, అమలు కానీ హామీలు,విఫలమైన గ్యారెంటీలు, రాజకీయ మోసం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే తెలంగాణ యువత గత బిఆర్ఎస్ పాలనలో పేపర్ లీకేజీలతో ద్రోహానికి గురైతే, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అబద్దపు హామీలు, వీగిపోయిన వాగ్దానాలతో మోసం చేయబడి, పూర్తిగా నిర్లక్ష్యానికి గుర్యయ్యారని అన్నారు. యువకుల ఆకాంక్షల నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారి ఆందోళనలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. దీంతో యువత వారి భవిష్యత్తు కోసం వీధుల్లోకి వచ్చి పోరాడవలసి వచ్చిందని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో నిరుద్యోగ యువకుల నిరసన కాంగ్రెస్ బూటకపు వాగ్దానాలు, మోసాన్ని గుర్తు చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కెసిఆర్ పిటిషన్‌పై నేడు సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ జులై 14,ప్రజావినికిడి:**
విద్యుత్ కొనుగోళ్ల దర్యాప్తు కమిషన్ ఏర్పాటుపై తెలంగాణ మాజీ సిఎం కె చంద్రశేఖర్ రావు పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు(సోమవారం) విచారిస్తుంది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సారథ్యంలోని న్యాయమూర్తులు జెబి పార్ధీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం పరిధిలో ఈ పిటిషన్ విచారణ ఖరారయింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉన్నప్పుడు ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ విద్యుత్ పంపిణీ కంపెనీలకు విద్యుత్ కొనుగోళ్లు, మణుగూరులో భద్రాది థర్మల్ పవర్ ప్లాంట్, దామెరచర్లలో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాల నిర్ణయాలపై దర్యాప్తునకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి వ్యతిరేకంగా కెసిఆర్ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లారు. కమిషన్ ఏర్పాటును చట్టవ్యతిరేకమని ప్రకటించాలనే



ఆయన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీనితో ఇప్పుడు కెసిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
హైకోర్టు తీర్పును సవాలుచేశారు. కమిషన్‌కు పక్షపాత ధోరణితో ఉండే రిటైర్డ్ జస్టిస్ ఎల్ నర్శింహ రెడ్డి సారధ్యం వహించడం అన్యాయం అని కెసిఆర్ తమ పిటిషన్‌లో తెలిపారు. అయితే కెసిఆర్ పేర్కొన్న అంశాలు ఆరోపణలుగా ఉన్నాయని, వీటికి ఆయన ఎటువంటి ప్రాతిపదిక చూపలేదని పేర్కొంటూ ఈ నెల 1వ తేదీన రాష్ట్ర హైకోర్టు 22 పేజీల తీర్పు వెలువరించింది. తనకు కమిషన్ వెలువరించిన సమన్లను సవాలు చేశారు. ఛైర్మన్‌కు రాసిన లేఖలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ఎటువంటి విద్యుత్ సమస్య లేకుండా చేసేందుకు పలు చర్యలు తీసుకున్నామని , ఈ క్రమంలో ఆటంకాలు లేకుండా అన్ని రంగాలకు 24/7 కరెంటు అందుతోందని, ఈ దశలో తీసుకున్న నిర్ణయాలను తప్పుపట్టడం, కమిషన్ ఏర్పాటు ఎంతవరకు సబబని కెసిఆర్ ప్రశ్నించారు. విద్యుత్ విషయంలో ఇంతకు ముందటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు , నిర్ధిష్టమైన రాజకీయ దురుద్దేశాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ఆఫ్ ఎంక్వైరీని వేసిందని కెసిఆర్ నిరసన వ్యక్తం చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# క్యూ1 ఫలితాలతో టీసీఎస్‌కు భారీ లబ్ధి

## టాప్-10లో ఏడింటి ఎం-క్యాప్ రూ.1.72 లక్షల కోట్లు రైజ్ !




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో ఏడు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.72,225.62 కోట్లు పెరిగింది. వీటిలో ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా లబ్ధి పొందింది. గత వారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 522.74 పాయింట్లు (0.65 శాతం) వృద్ధి చెందింది. శుక్రవారం స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 622 పాయింట్లు పుంజుకుని 80,519.34 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ లో సెన్సెక్స్ 996.17 పాయింట్ల లబ్ధితో ఆల్ టైం గరిష్ట స్థాయి 80,893.51 పాయింట్ల వద్దకు దూసుకెళ్లింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,393.92 కోట్లు వృద్ధి చెంది రూ.15,14,133.45 కోట్లకు చేరుకుంది. శుక్రవారం టీసీఎస్ షేర్ శుక్రవారం దాదాపు ఏడు శాతం పుజుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టీసీఎస్ పుంజుకుని 8.7 శాతం గ్రోత్ తో రూ.12,040 నికర లాభాలు గడించింది. ఇక ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31,858.83 కోట్లు పెరిగి రూ.5,73,258.78 కోట్లకు చేరింది. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేసన్ రూ. 26,905.14 కోట్లు పెరిగి రూ.7,10,827.27 కోట్లకు పెరిగింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ. 22,422.12 కోట్ల వృద్ధితో రూ. 6,64,947.01 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 17,668.92 కోట్లకు పెంచుకుని రూ.6,16,156.81 కోట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9,066.19 కోట్లు పెరిగి రూ.21,60,628.75 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.1,910.5 కోట్ల వృద్ధితో రూ.8,15,705.36 కోట్లకు చేరుకున్నది. ప్రముఖ ప్రైవేట్ బ్యాంకు %-% హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,069.29 కోట్లు హరించుకుపోయి రూ.12,35,825.35 కోట్లకు చేరుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 356.99 కోట్ల పతనంతో రూ.7,67,204.26 కోట్ల వద్ద స్థిర పడింది. మరో ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ. 210.5 కోట్ల నష్టంతో రూ.8,67,668.16 కోట్ల వద్ద ముగిసింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 టాప్ 10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతోంది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

## నాపై రెండు సార్లు హత్యా యత్నం జరిగింది.. టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ ట్వీట్!



గ్లోబల్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ 'టెస్లా' సీఈఓ ఎలన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎనిమిది నెలల్లో తనను హత్య చేసేందుకు రెండుసార్లు ప్రయత్నాలు జరిగాయని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ పెట్టారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం నేపథ్యంలో ఎలన్ మస్క్ తన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. టెక్సాస్ లోని టెస్లా ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే కొందరు వ్యక్తులు తనను తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. ట్రంప్ మీద హత్యాయత్నం నేపథ్యంలో ఎలన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎలన్ మస్క్ పోస్టుకు 'ఎక్స్' యూజర్ రిప్లయ్ ఇస్తూ.. 'ప్లీజ్.. ప్లీజ్.. మీ భద్రతను మూడు రెట్లు పెంచుకోండి. ట్రంప్ కోసం వచ్చిన వారు మీకోసం కూడా వస్తారు' అని పేర్కొన్నాడు. దీనిపై ఎలన్ మస్క్ ప్రతి స్పందిస్తూ 'ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతున్నాయి. గత ఎనిమిది నెలల్లో ఇద్దరు వ్యక్తులు (వేర్వేరు సందర్భాల్లో) తనను చంపేందుకు ప్రయత్నించారు. టెక్సాస్ లోని టెస్లా ప్రధాన కార్యాలయానికి వెళుతున్న నన్ను వారు తుపాకులతో బెదిరించారు. అలా చేసినందుకు వారు అరెస్ట్ అయ్యారు' అని తెలిపారు.

## 5.74 లక్షల కోట్లకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు




**న్యూఢిల్లీ :** ప్రత్యక్ష పన్ను వసూళ్లలో రెండంకెల వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 19.54 శాతం పెరిగి రూ.5.74 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) వెల్లడించింది. కార్పొరేట్ సంస్థలు అధికంగా అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులు జరపడం ఇందుకు కారణమని తెలిపింది. అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 27.34 శాతం ఎగబాకి రూ.1.48 లక్షల కోట్లకు చేరాయి. దీంట్లో కార్పొరేషన్ ఆదాయ పన్ను(సీఐటీ) వసూళు 1.14 లక్షల కోట్లు కాగా, వ్యక్తిగత ఆదాయ పన్ను (పీఐటీ) రూ.34,470 కోట్లని పేర్కొంది. ఈ నెల 11 నాటికి నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.5,74,357 కోట్లు కాగా, వీటిలో సీఐటీ రూ.2,10,274 కోట్లు, పీఐటీ రూ.3,46,036 కోట్లని తెలిపింది. అలాగే రూ.70,902 కోట్లను రిఫండ్ రూపంలో చెల్లించింది.

## నయా కార్లు వచ్చేస్తున్నాయ్..

**న్యూఢిల్లీ :** కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలు నయా మాడళ్లను అందుబాటులోకి తీసుకోస్తున్నాయి. ప్రస్తుత నెలలో కూడా సరికొత్త మాడళ్లను ప్రవేశపెట్టబోతున్నాయి. వీటిలో టాటా, నిస్సాన్, హ్యుందాయ్, మెర్సిడెజ్, బీఎండబ్ల్యూ వంటి అరడజన్‌కు పైగా సంస్థలు తమ కొత్త మాడళ్లను విడుదల చేయబోతున్నాయి. దీంట్లో ప్రీమియం సెడాన్, లగ్జరీ హ్యాచ్‌బ్యాక్, పలు ఎస్‌యూవీలతో పాటు ఎలక్ట్రిక్ కార్లు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

**టాటా కర్వ్ ఈవీ**

టాటా మోటర్స్ ఈవీల పరిధిని మరింత విస్తరించడంలో భాగం మరో మాడల్‌ను విడుదల చేయడానికి రెడీ అయ్యింది. టాటా కర్వ్ ఈవీ పేరుతో విడుదల చేయనున్న ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనన్నది. ఈ కారు ధర రూ.20 లక్షల కంటే అధికంగా ఉంటుందని అంచనా. 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్, 10.25 అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. ఈ మాడల్‌నే ఈ నెల చివర్లో అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నది.

**నిస్సాన్ ఎక్స్-ట్రైల్**

దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టి దశాబ్దకాలం పూర్తైన సందర్భంగా నిస్సాన్..ఫోర్త్ జనరేషన్ అవతార్ మాడల్‌ను ప్రవేశపెట్టడానికి సిద్ధమైంది. ప్రీమియం టచ్ ఇన్‌సైడ్, 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్, అడాస్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్, 8 స్పీడ్ సీవీటీ ఆటోమేటిక్‌గా ఈ మాడల్‌ను రూపొందించింది.

**హ్యుందాయ్ అల్కాజర్ నయా..**

అల్కాజర్‌లో నయా మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేయడానికి సిద్ధమైంది హ్యుందాయ్ మోటర్. ఈ నెల చివర్లో అందుబాటులోకి రానున్న ఈ కారు ధర రూ.17 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌లో 10.25 ఇంచుల స్క్రీన్, డ్యూయల్-జోన్ ట్మక్లెమెట్ కంట్రోల్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, ఏడు



ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**బీఎండబ్ల్యూ 5 సిరీస్**

జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ.. ఎనిమిదో జనరేషన్ 5 సిరీస్ మాడళ్లను మార్కెట్లోకి విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఈ మాడళ్లు అంతర్జాతీయ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. డ్యూయల్ డిజిటల్ స్క్రీన్, 4-జోన్ ట్మక్లెమెట్ కంట్రోల్, ఏడీఏఎస్, పెట్రోల్, డీజిల్‌తోపాటు హైబ్రిడ్ కూడా తయారు చేసింది.

# భారత్‌దే లెజెండ్స్ ట్రోఫీ

**ఫైనల్‌లో పాకిస్థాన్ ఓటమి**

**ఎడ్జ్‌బాస్టన్:** అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన మాజీ క్రికెటర్లు ఆడే 'వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. యువరాజ్ సింగ్ సారథ్యంలోని టీమ్‌ఇండియా ఫైనల్‌లో 5 వికెట్ల తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఓడించింది. ఈనెల 3 నుంచి 13 దాకా జరిగిన ఈ టోర్నీలో భాగంగా భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి ముగిసిన ఫైనల్‌లో యూనిస్ ఖాన్ సారథ్యంలోని పాక్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 156/6 పరుగులు చేసింది. షోయబ్ మాలిక్ (41) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో అనురీత్ సింగ్ (3/43) రాణించాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. 19.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తిచేసింది. అంబటి రాయుడు (50) అర్ధ సెంచరీతో రాణించగా గురుకీరత్ (34), యూసుఫ్ పఠాన్ (30) దూకుడుగా ఆడి భారత్ విజయాన్ని ఖాయం చేశారు.




# విజయంతో ముగించారు

**ఐదో టీ20లోనూ భారత్ గెలుపు**

**సిరీస్ 4-1తో కైవసం**

**రాణించిన శాంసన్, ముకేశ్**

జింబాబ్వే పర్యటనలో యువ భారత జట్టు అదరగొట్టింది. ఆదివారం ఆతిథ్య జట్టుతో జరిగిన ఐదో టీ20లో జింబాబ్వేపై 42 పరుగుల తేడాతో గెలిచింది. సంజూ శాంసన్ (45 బంతుల్లో 58, 1 ఫోర్, 4 సిక్సర్లు), శివమ్ దూబె (12 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. మోస్తరు లక్ష్య ఛేదనలో జింబాబ్వే 18.3 ఓవర్లలో 125 పరుగులకే చాప చుట్టేసింది. డియోన్ మైర్స్ (32 బంతుల్లో 34, 4 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో ముకేశ్ కుమార్ (4/22), దూబె (2/25) ధాటికి జింబాబ్వే బ్యాటర్లు తోకముడిచారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న దూబెకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కగా సిరీస్ ఆసాంతం రాణించిన వాషింగ్టన్ సుందర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' లభించింది. ఆదుకున్న శాంసన్ : టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. భారత ఇన్నింగ్స్‌లో తొలి రెండు బంతులను భారీ సిక్సర్లుగా మలిచిన జైస్వాల్ (12).. రజా వేసిన నాలుగో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. వేగంగా ఆడిన అభిషేక్ (14), శుభ్‌మన్ గిల్ (13) సైతం విఫలమవడంతో భారత్ 40 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ క్రమంలో శాంసన్, రియాన్ పరాగ్ (22) భారత్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేయడమే గాక స్కోరుబోర్డునూ ముందుకు నడిపించారు. జింబాబ్వే బౌలర్లు కట్టడిచేయడంతో మధ్య ఓవర్లలో పరుగుల రాక మందగించినా వీలుచిక్కినప్పుడల్లా శాంసన్ సిక్సర్లు బాదాడు. మవుట 15వ ఓవర్లో పరాగ్ నిష్క్రమించడంతో 65 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అర్ధ సెంచరీ పూర్తిచేశాక శాంసన్‌ను ముజరబని ఔట్ చేశాడు. క్రీజులోకి రాగానే మూడో బంతికి సిక్స్ బాదిన దూబె ఎంగర్వ 19వ ఓవర్లో 4,6,4 తో భారత స్కోరును 150 మార్కు దాటించాడు. ముకేశ్ పేస్‌కు విలవిల : ఛేదనలో జింబాబ్వేను ముకేశ్ వణికించాడు. తొలి ఓవర్లో మూడో బంతికే ఓపెనర్ వెస్లీని బౌల్డ్ చేసిన అతడు.. మూడో ఓవర్లో బెన్నెట్ (10)ను




వాషింగ్టన్ సుందర్ 9వ ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. డియోన్‌నును పెవిలియన్ కు పంపిన దూబె.. అద్భుత త్రో తో రజా (8)ను రనౌట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన జింబాబ్వే బ్యాటర్లలో ఫరజ్ అక్రమ్ (13 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడేందుకు ప్రయత్నించినా ముకేశ్ 19వ ఓవర్లో అతడి ఆట కట్టించడంతో ఆతిథ్య జట్టు ఓటమి ఖరారైంది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లలో 167/6 (సంజూ 58, దూబె 26, ముజరబని 2/19, రజా 1/37).

జింబాబ్వే: 18.3 ఓవర్లలో 125 ఆలౌట్ (డియోన్ 34, అక్రమ్ 27, ముకేశ్ 4/22, దూబె 2/25)

# మీరు రాకుంటే మేమూ రాం!

**చాంపియన్స్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకిస్తున్న పాక్**




**లాహోర్:** వచ్చే ఏడాది తమ దేశంలో జరుగబోయే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు భారత్ నిరాకరించడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో ఆడేందుకు భారత జట్టు పాకిస్థాన్‌కు రాకుంటే 2026లో భారత్/శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే టీ20 వరల్డ్ కప్‌లో తాము ఆడబోమని హెచ్చరించినట్టు పాక్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేగాక చాంపియన్స్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌నూ తాము అంగీకరించబోమని టోర్నీ మొత్తం పాక్‌లోనే జరగాలని పీసీబీ పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ విషయంలో ఐసీసీ ఇరు దేశాల బోర్డులను ఎలా సమన్వయపరుస్తుంది..? ఈ సమస్యకు ఏ పరిష్కారం కనుగొంటుందో తెలియాలంటే ఈనెల 22 దాకా ఆగాల్సిందే. జూలై 19-22 మధ్య కొలంబో (శ్రీలంక) వేదికగా జరిగే ఐసీసీ వార్షిక సమావేశంలో దీనిపై ఓ స్పష్టత వచ్చే అవకాశముంది.

# క్రేజీ టాక్.. రవితేజతో ఊర్వశి రౌటేలా రొమాన్స్.. !



వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ మెరిసింది బాలీవుడ్ భామ ఊర్వశి రౌటేలా ( Urvashi Rautela . ఈ భామ తొలిసారి టాలీవుడ్ క్రేజీ ప్రాజెక్ట్ ఎన్‌బీకే 109లో తొలిసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో కూడా నటిస్తోంది. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే ఊర్వశి రౌటేలా తెలుగులో మరో సినిమాకు సంతకం చేసిందన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ భామ కొత్త ప్రాజెక్ట్ బాబీ డైరెక్షన్‌లోనే చేయబోతుందన్న వార్త ఒకటి నెట్టింట షికారు చేస్తోంది.మాస్ మహారాజా రవితేజ ప్రజల మనిషి టైటిల్‌తో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సైన్ చేశాడని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ హై ఓల్టేజ్ ఎంటర్‌టైనర్‌లో ఇద్దరు హీరోయిన్లు ఉండనుండగా.. ఊర్వశి రౌటేలా వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఇక మరో భామ డింపుల్ హయతి కూడా రవితేజ పక్కన మరోసారి మెరవనుంది. లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించనున్న ఈ మూవీ 2024 చివరలో సెట్స్‌పైకి వెళ్లనుందని తెలుస్తోంది. రవితేజ ప్రస్తుతం హరీష్ శంకర్ డైరెక్షన్‌లో మిస్టర్ బచ్చన్ జసినిమా చేస్తున్నాడు. ఆర్‌సీ 75వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన సితార్ సాంగ్ నెట్టింట మంచి స్పందన రాబట్టుకుంటోంది.

# మంచు విష్ణు కన్నప్పలో శరత్ కుమార్ పాత్ర ఇదే.. లుక్ వైరల్

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. కన్నప్పలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. తాజాగా మూవీ నుంచి ఈ చిత్రంలో శరత్ కుమార్ పాత్రలో నటిస్తోండగా.. ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఖడ్గాలు చేతిలో పట్టుకొని పోరుకు రెడీ అంటున్న లుక్‌లో రౌద్రరూపం చూపిస్తున్నాడు శరత్‌కుమార్. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. శివుడి ఆరాధ్య భక్తుడు కన్నప్ప ఇతిహాస ప్రయాణాన్ని చూపించబోతున్నాం. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను పొందేందుకు రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన చేతిలో ఖడ్గం పట్టుకొని సమరంలో ఉన్న మంచు విష్ణు కన్నప్ప పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ కన్నప్పలో శివుడిగా కనిపించబోతున్నాడు. ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.





# కృతి, శ్రీలీల ప్లేస్‌ను కబ్జా చేస్తున్న మరో బ్యూటీ.. భాగ్యశ్రీ బోర్సే.

తెలుగు మీద మరో సెన్సేషన్ క్రియేట్ అవుతోంది. నిన్న మొన్నటి వరకు టాలీవుడ్‌లో హల్ చల్ చేసిన శ్రీలీల, కృతి శెట్టి కాస్త సైడ్ ఇవ్వటంతో ఇప్పుడు ఆ ప్లేస్ మీద కర్చీఫ్ వేస్తున్నారు ఓ నార్త్ బ్యూటీ. త్వరలో ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న ఈ బ్యూటీ.˝ల్లో మాత్రం సినిమాలు చేస్తున్నారు. కృతి లాగే టాలీవుడ్‌లో సెన్సేషన్ సృష్టించిన మరో బ్యూటీ శ్రీలీల. వరుస హిట్స్‌తో మంచి ఫామ్‌లో కనిపించిన ఈ బ్యూటీ తరువాత స్లో అయ్యారు. శ్రీలీల కెరీర్ స్టార్టింగ్‌లో ఒకటి రెండు సినిమాలు మాత్రమే సక్సెస్ అయ్యాయి. తరువాత వరుస ఫ్లాప్‌లతో డీలా పడిపోయారు ఈ బ్యూటీ. దీంతో వీళ్ల ప్లేస్‌ను కబ్జా చేసేందుకు మరో బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. రవితేజ హీరోగా తెరకెక్కుతున్న మిస్టర్ బచ్చన్ సినిమాతో సౌత్ ఎంట్రీ ఇస్తున్నారు భాగ్యశ్రీ బోర్సే. సౌత్‌లో తొలి సినిమా రిలీజ్ కాకముందే భాగ్యశ్రీ ఖాతాలో మరో మూడు సినిమాలు చేరాయి. దీంతో ఈ బ్యూటీ కూడా మరో సిల్వర్ స్క్రీన్ సెన్సేషన్ అయ్యే ఛాన్స్ ఉందంటున్నారు క్రిటిక్స్. యితే భాగ్యశ్రీ అయినా ఆ ఇమేజ్‌ను కంటిన్యూ చేస్తారా.. లేక కృతి, శ్రీలీల లాగే ఫేడ్ అవుట్ అవుతారా చూడాలి.



# అంజలి ఎవరిపై ప్రతీకారం తీర్చుకోవాలో..? హాట్ టాపిక్‌గా బహిష్కరణ

ఇటీవలే గాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో డిఫరెంట్ రోల్‌లో మెరిసింది రాజోలు సుందరి అంజలి. తెలుగు, తమిళం భాషల్లో సూపర్ ఫ్యాన్ పాలోయింగ్ ఉన్న ఈ భామ తాజాగా బహిష్కరణ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొస్తుందని తెలిసిందే. ఇటీవలే ట్రైలర్ కూడా విడుదల చేశారు మేకర్స్. మంచోడు చేసే మొదటి తప్పేంటో తెలుసా..? చెడ్డోడి చరిత్ర తెలుసుకోవడమే.. మనసే ఏమంటుందయ్యా అని అడిగితే ఇంకా కొత్త రుచులేమైనా ఉంటే బాగుంటుందనిపిస్తుంది.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. బాగా నచ్చాలి.. పిచ్చి ఉండాలి రా మనిసంటే.. ప్రేయసి గురించి చెప్తుంటాడు హీరో (శ్రీ తేజ్). లోకంలో ప్రతీ యుద్ధం స్వార్థంతోనే మొదలవుతుందని విలన్ అంటున్నాడు. ఈ డబ్బు కోసమేనా ఇంకా ఇక్కడున్నావ్ అని అంజలిని అడిగితే.. ఈ డబ్బు కోసం నేనిన్ని రోజుల ఇక్కడున్నానుకుంటున్నావా..? అసలు మీ ఊళ్లో ఎలాంటి మనుషులున్నారో నీకు తెలుసా..? అని ప్రియుడిని అడుగుతుంది అంజలి. మా కాళ్ల కింద బతకడానికి మా పక్కలో నలగడానికి పుట్టినోళ్లే మీరు అంటూ సాగుతున్న సంభాషణలు సినిమా అగ్రవర్ణాలు అణగారిన వర్ణాల మీద చూపించే వివక్ష నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తున్నాయి. ఇంతకీ అంజలికి ఎలాంటి అన్యాయం జరిగింది.. దీనికి ఎలా ప్రతీకారం తీసుకుందనే నేపథ్యం వెబ్ సిరీస్‌లో చూపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ 5లో జులై 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది బహిష్కరణ. ఈ ప్రాజెక్ట్‌ను జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా సంయుక్తంగా తెరకెక్కించాయి. అంజలి బోల్డ్ అవతార్‌తో సాగుతున్న ట్రైలర్ ఇంప్రెసివ్‌గా సాగుతూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.

**Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613**